కథ

వడివడిగా మేడమెట్లెక్కి రాకెట్‌లా రూంలోకి దూసుకొచ్చింది కరుణ.

"ఏమయిందే?" కంగారుగా అడిగింది. రూంమేట్ సుదీప్తి.

హ్యాండ్‌బ్యాగ్‌ని టేబిల్ పైకి, హైహీల్స్‌ని గోడవైపుకు విసిరి, బెడ్‌పై బోర్లాపడి భోరుమంటూ విలపించింది.

విషయం అర్థంగాక, అయోమయంగా చూసింది సుదీప్తి.

రెండడుగులు ముందుకేసి, బెడ్‌పైకి చేరి, నెమ్మదిగా కరుణ తల నిమురుతూ, ఏం జరిగిందే... వెళ్లేటప్పుడు హుషారుగా వెళ్లినదానివి, వచ్చాక ఇలా.....!

వెల్లకిలా తిరిగి, కన్నీళ్లను తుడుచుకుని, ఏదో చెప్పబోయి, మరుక్షణం వెక్కి వెక్కి ఏడుస్తూ, రెండు చేతులు ముఖానికడ్డు పెట్టుకుంది కరుణ.

సుదీప్తిలో అనుమానం మొలకెత్తింది. ఇదేదో సీరియస్ విషయమని నిర్ధారించుకుని, "పదవే హాస్పిటల్‌కి పదా" అంటూ కరుణ చేయిపట్టి లాగింది.

సుదీప్తి చేతిని విదిలించుకుని, "నాకేం కాలేదు...!" అరిచింది కరుణ.

"అది తేల్చుకుందామనే హాస్పిటల్‌కు పోదామన్నది...."

"ఎవడే వాడు... ఎక్కడుంటాడు, నిన్ను ఇంత క్షోభకు గురిచేసిన ... ఆ వెధవను చంపేస్తాను..." ఆవేశంగా ఊగిపోతుంది సుదీప్తి.

అంతవరకు నోరు మెదపని కరుణ, "నువ్వనుకుంటున్నట్టు ... ఏం జరగలేదు..." అంది

"నా దగ్గరేదో దాస్తున్నావు కరు, నిజం చెప్పు... టెల్‌మి..." ప్రేమగా అడిగింది సుదీప్తి.

"నీకంటే నాకాప్తులెవరున్నారు దీప్తి....?" చెబుతాను, ఆఫీసు దగ్గరి బస్సుస్టాపులో పరిచయమయ్యాడు సురేష్. అతని అందాని కాకర్షించబడి, పరిచయం పెంచుకున్నాను. కొన్నాళ్లకు మా మధ్య ప్రేమ చోటు చేసుకుంది.

కరుణ మాటకడ్డొస్తూ, "నువ్వనేది, సి.టి.సి. బ్యాంక్‌లో పనిచేసే సురేష్ గురించా...!" ఇన్‌వెస్టిగేటింగ్ ధోరణిలో అడిగింది సుదీప్తి."అవును, నీ కెలా తెలుసు....!" అయోమయంగా చూస్తోంది కరుణ.

"హి ఈజ్ ఏ టిమిడ్ ఫెలో ... ఐ...నో..." అంటూ ఫ్రిడ్జ్ తెరిచి సాఫ్ట్ డ్రింక్ ఓపెన్ చేసి కరుణ చేతికందించింది.

అంత టెన్షన్‌లోను.... "థాంక్స్" అంది కరుణ.

"మై ప్లెజర్..." అంటూ రిలాక్స్‌డ్‌గా చూస్తోన్న సుదీప్తినుద్దేశించి, అతన్ని నువ్వింతకుముందే కలిసావా, మా ప్రేమ విషయం చెప్పాడా, ఎప్పుడు, ఎక్కడ, ఏ రోజు కలిశావ్, చెప్పు దీప్తి..." అసహనంగా అడిగింది కరుణ.

"అంత నెర్వస్‌నెస్... ఎందుకే...?" ఓ రోజు నాకు ఐస్ క్రీమ్ పార్లర్‌లో కలిసి, సి.టి.సి. బ్యాంక్‌లో క్రొత్తగా జాయిన్ అయ్యానని, పరిచయం చేసుకున్నాడు. అప్పుడప్పుడు కలుస్తుండేవాడు.

"హాయ్, బాయ్‌లతో, కొన్నాళ్లు గడిచింది. ఓరోజు ధైర్యం చేసి "జాయిన్ మి ఫార్ ఏ పీజా" అని పీజా కార్నర్‌కు తీసుకెళ్లాడు.

శ్రద్ధగా వింటోంది కరుణ.

మళ్లీ ఫ్రిడ్జ్ తెరిచి, సాఫ్ట్ డ్రింక్ బాటిల్ ఓపెన్ చేసి, ఓ సిప్ కొట్టి, లొట్టలేస్తూ, "నన్ను కార్నర్ చెయ్యొచ్చని చూశాడు.

"స్కౌండ్రల్ " కసిగా తిట్టింది కరుణ.

"మరోసారి కలిసి క్రెడిట్ కార్డు తీసుకోమని బలవంతపెట్టాడు ". సరదాగా ఓ.కే. అన్నాను. అంతే, మూడ్రోజుల్లో, ఓ కార్డు చేతికిచ్చి, "యూ క్యాన్ స్పెండ్ అప్ టు ఫిఫ్టీ థౌజండ్ రూపీస్ ఆన్ దిస్ కార్డ్" అని... హీ.... హీ.... హీ.... అంటూ ఇకిలించాడు.

"తరువాత ఏం జరిగింది....!" కరుణ మనసంతా అదోలా ఆలోచిస్తోంది.

"ఏముంది, ఈజీ మనీ దొరికిందని, సరదాగా ఖర్చు పెట్టాను, సరదాలు తీర్చుకున్నాను. నెల తిరిగే సరికి, మినిమమ్ పేమెంట్ స్టేట్‌మెంట్ వచ్చేది. పాపం పెరిగినట్టు, బ్యాలెన్స్ పెరుగుతూ పోయింది. నా విలాసాల విలువ ఏభై వేలకు పెరిగింది. ఇందులో కొంతవరకు అతని చలవే." సోది చెబుతాననుకుంటున్నావా కరు.

"అబ్బే ... అదేం లేదు...." తడుముకుంది కరుణ.

కొన్నాళ్ల మినిమమ్ పేమెంట్ కట్టలేకపోయాను. సురేష్ నా దగ్గరకొచ్చి, వాళ్ల మేనేజర్ నాతో పర్సనల్‌గా ఏదో మాట్లాడాలని, వాళ్ల ఆఫీసుకు రమ్మన్నాడు.

"అప్పుడు నువ్వేమన్నావు...!" ఆత్రుత ఆపుకోలేకపోతుంది కరుణ.

"లాగి లెంపకాయ కొట్టాలనిపించింది...."

"కొట్టావా..."



"నో...! వెంటనే మిస్ అండర్‌స్టాండ్ చేసుకోవడం దేనికని, సరే పదా మీ ఆఫీసుకి అని సురేష్‌తో వెళ్లాను."

వాళ్ల ఆఫీసులోకి ఎంటర్ అవుతుంటే చల్లని ఏ.సి.గాలి నా మనోభావాలను కాస్త కూలింగ్ ఎఫెక్ట్ ఇచ్చింది, విజిటర్స్ లాంజ్‌లో కాసేపు వెయిట్ చేశాక, సురేష్ తిరిగొచ్చి, మేనేజర్ గారు రమ్మంటున్నా రనగానే ఆయనుండే క్యాబిన్‌లో కెళ్లాను.

"ఓ.కే. బై బై అంటూ సురేష్ వెళ్లిపోయాడు. కాస్త కంగారువడ్డాను. కొంచెం అనీజీగా ఫీలౌతూ అతని ముందున్న ఒకే ఒక్క చెయిర్‌లో కూలబడ్డాను.

"ఎస్ మేడమ్.... వాట్ క్యాన్ ఐ డూ ఫార్ యూ" అంటూ చాలా సౌమ్యంగా అడిగాడు. అతనంటే నాకున్న కోపం కాస్త తగ్గింది. "ఐ యామ్ సుదీప్తి, ఏ కార్డ్ హోల్డర్ ఆఫ్ యువర్ బ్యాంక్" అని నన్ను నే ఇంట్రడ్యూస్ చేసుకున్నాను.

కరుణ దీనంగా చూస్తుంది. కాని ఆమె ముఖంలో ఆతృత తాలూకు ఛాయలు కనిపిస్తున్నాయి.,

సుదీప్తికి ఇదేది పట్టనట్లు, తన అనుభవం చెబుతూ పోతుంది.

"కంప్యూటర్‌లో నా కార్డు నెంబర్ ఫీడ్ చేసి." నాకేసి చూస్తూ యూ హావ్ క్రాస్డ్ యువర్ లిమిట్స్ అన్నాడు. నాకొళ్లుమండి, వాట్ డు యూ మీన్" అన్నాను.

ఇప్పుడు కాస్త ఇంటరెస్టింగ్‌గా వింటోంది కరుణ.

"గుమ్మడికాయల దొంగలా పోజిచ్చి, "ఐ మీన్, యువర్ క్రెడిట్ కార్డ్ లిమిట్" అన్నాడు.

"నాక్కాస్త రిలీఫ్ అనిపించింది, "గివ్ మీ సమ్ టైం, డ్యూస్ క్లియర్ చేస్తానన్నాడు." "ఓ.కే., బట్ ఇన్ రిటర్న్...." అంటూ నసుగుతుండగా అతని మాటలకడ్డొచ్చి... "యూ.... " అంటూ కసురుకున్నాడు.

"కూల్ డౌన్ మిస్, డోంట్ మిస్ అండర్‌స్టాండ్, ఇన్ రిటర్న్ ఐ వాంట్ యూ టు ఇంట్రడ్యూస్ ఎట్‌లీస్ట్ థర్టీ న్యూ మెంబర్స్" అన్నాడు.

"ఓ.సి. ఇంతే కదా... ఓ.కే. అని అక్కడనుంచి బయలుదేరాను. ఆ తరువాత ఎన్నెన్ని పాట్లు పడ్డానో ఆ భగవంతుడికే తెలుసు. అవసరమున్నా లేకున్నా అయిన వాళ్లతో, కాని వాళ్లతో పరిచయాలు పెంచుకున్నాను. క్లబ్స్ మెంబర్ షిప్, క్రొత్త క్రొత్త ఫ్రెండ్స్, సరిక్రొత్త అలవాట్లు, అంతా క్రొత్త ప్రపంచం...." ఇలా చెప్పుకుపోతున్న సుదీప్తి, సడన్‌గా ఏదో రియలయిజ్ అయినదానిగా, సారీ కరు, నిన్ను ఓదార్చడంపోయి, నా అనుభవాన్ని చెప్పడం మొదలెట్టాను.

"ఫర్వాలేదు దీప్తి, ఇంతకీ నువ్వు సురేష్ విషయం చెప్పనే లేదు", లోలోపల టెన్షన్ ఫీలవుతున్నా, పైకి గంభీరంగానే వుంది కరుణ.

"ప్చ్...! ఏం చెప్పమంటావు కరు, రోజూ నన్ను ఫాలో చేసేవాడేకాని, మాట్లాడితే, కొత్త మెంబర్ దొరికాడా" అంటూ వేధించుకు తినేవాడు. ఆ సుత్తి భరించలేక, తప్పించుకు తిరిగేదాన్ని. పట్టి డబ్బు మనిషి. హీ ఈజ్ ఏ ప్యూర్ బిజినెస్ ఫెలో... ఛీ...!" చీత్కరించింది సుదీప్తి.

ఇదంతా విన్నాక, అసహనంగా కరుణ అంది, "నీలాగే నేను నా ఫ్రెండ్స్‌ని మెంబర్స్ చేయించాను, కాని నీలా నేనేం వృధా ఖర్చు చేయలేదు. స్వభావికంగా సురేష్ కాస్త పిసినారి. పొదుపుగా ప్రేమించేవాడు. ప్రేమలో అడ్వాన్స్ అవకుంటే, మంచి వాడనుకున్నాను, బట్ హీ ఈజ్ ఏ అపర్ట్యూనిస్ట్....!"

"ఏం చేశాడే...!" అడిగింది సుదీప్తి.

"ఈరోజు ప్రొద్దున్న పదిన్నరకు, సంజీవయ్య పార్కు దగ్గర కలవమన్నాడు. పెళ్లి విషయం మాట్లాడాలి అంటే సంతోషంగా, ఆఫీసుకు డుమ్మాకొట్టి షార్ప్‌గా పదిన్నరకు సురేష్ చెప్పిన చోటుకి వెళ్లాను."

"వచ్చాడా...!" ఇంక్విజిటివ్‌గా అడిగింది సుదీప్తి.

"రాక... ఛస్తాడా..., వచ్చాడు, వచ్చీ రావడంతోనే, పెళ్లి బాంబు పేల్చాడు, దీప్తి ..."

"పెళ్లి బాంబేమిటే ఇదేదో కొత్తగా వుంది..." కరుణను అయోమయంగా చూసింది సుదీప్తి.



## గాయని కాబోయి నటి అయిందట!

ఇటీవలే బాలీవుడ్‌లో కాలుమోపిన యుక్తాముఖి సంగతి ఇది. తల్లేమో యుక్తను ఇంటీరియర్ డిజైనర్ చేయాలనుకుంటే, తండ్రి డాక్టర్ను చేయాలనుకున్నాట్ట. యుక్త మాత్రం హిందూస్తానీ సంగీతంలో శిక్షణ పొందిందట, క్లాసికల్ గాయని కావాలనుకుని. చివరికి నటి అయిపోయింది మరి! తాను ఐదడుగుల పదకొండంగుళాల పొడుగున్నా చాలామంది పొడుగు హీరోలున్నారు కాబట్టి పరవాలేదంటూంది యుక్త. పెద్దబ్యానర్ల చిత్రాలెందుకొప్పుకోలేదని అంతా అడుగుతున్నారట యుక్తను. దానికి సమాధానంగా ఏమంటూందో తెలుసా? "మొదట్లో అమితాభ్‌బచ్చన్ వచ్చినప్పుడు కూడా అంతా రకరకాలుగా మాట్లాడారు. మరి ఇవాళ ఆయన్నే 'లివింగ్ లెజెండ్' అంటున్నారు. నాకూ కాస్త పేరు రానివ్వండి, ఇవాళ నా వెనుక మాట్లాడినవారందరి నోళ్లూ మూతపడతాయి. నేను రిజర్వ్‌డ్‌గా వుంటాను. అలా వుండేవారినే సక్సెస్ వరిస్తుంది!" అని. అంటే గలగలా మాట్లాడేవారిని సక్సెస్ వరించదా?

ఎస్.



"శుభలేఖ చేతికందిస్తే, సంబరపడ్డాను, గురుడు మంచి ఫాస్ట్ అనుకున్నాను..." జరిగిన విషయాల్ని, పూసగుచ్చినట్లు చెప్పుకుపోతోంది కరుణ.

"విప్పి చూస్తే, పెళ్లికూతురు పేరు కరుణ చందన అని వ్రాసి వుంది.... ఏంటి, నా పేరు మార్చావు, ఆశ్చర్యంగా అడిగాను, మనిషికూడా మారింది. ఈ విషయం చెబుదామనే, నిన్ను అర్జంటుగా రమ్మన్నాను, అంటూ అసలు కారణం చెప్పాడు.

"పచ్చి మోసం... దగ, కుట్ర..." ఆవేశంగా అరిచాను.

"నాదా, నీదా...." అన్నాడు. "అర్థంగాక, బిత్తర చూపులు చూస్తున్న నన్నుద్దేశించి, మా బాస్ నాకు ఫిఫ్టీ లాక్స్ టార్గెట్ ఇచ్చాడు. నీతో చాలాసార్లు చెప్పాను, నువ్వంతగా పట్టించుకోలేదు. నాకు నా ఉద్యోగం ముఖ్యం, అందుకే కరుణచందనతో మా వాళ్లు నా పెళ్లి ఫిక్స్ చేశారు. అమ్మా,నాన్న కోరినంత కట్నం ఇస్తామన్నారు.

"నాతో కట్నం ఇష్టం లేదన్నావు...." నిలదీసాను.

"ఇప్పుడు అంటున్నాను...!" అన్నాడు.

అతని మనస్తత్వం అర్థం కాలేదు, ధైర్యంచేసి, "మరెందుకు ఒప్పుకున్నావు." అన్నాను. దానికి ఇలా వివరించాడు.

"నాకు కాబోయే మామగారు పెద్ద బిజినెస్ మ్యాగ్నెట్. ఆయనకు చాలా ఇన్‌ఫ్ల్యూయెన్స్ నా కెరీర్ ప్రొగ్రెషన్‌లో చాలా ఉపయోగపడతాడు.

యూనో ఇట్ ఈజ్ ఏ పొటెన్షియల్ అలయన్స్, అందుకే ఒప్పుకున్నాను. నీ ప్రేమ నిజమైతే నా అభివృద్ధినే కోరుకుంటావనే నమ్మకంతో నిన్ను రమ్మన్నాను. ఆ! కరుణ నా పెళ్లికి తప్పక వస్తావు కదూ. ప్రామిస్ అంటూ నాకు షేక్‌హ్యాండ్ ఇచ్చాడు.

"ఆ క్షణం ఎలా రియాక్ట్ అవాలో అస్సలు తోచలేదు," గుండె లోతుల్లోంచి పొంగుకొస్తున్న దుఃఖాన్ని దిగమ్రింగుకున్నాను, అటుగా వస్తున్న ఓ ఖాళీ ఆటోను ఆపి అందులోకి దూరి ఇదిగో ఇలా వచ్చాను.

"ఓ షిట్ ... మరో భగ్న ప్రేమ కథ..." ఇంతదానికే నువ్వలా బాధపడితే ఎలాగే నన్నెలా మోసం చేశాడో విన్నావు కదా... పతనమవుతున్న నా జీవితాన్ని చూసి... నేను ఏడుస్తున్నానా... నో... నెవర్... ఫార్ట్యూన్ ఫేవర్స్ ది బ్రేవ్ ... ధైర్యే సాహసే లక్ష్మి ..." కమాన్ చీర్ అప్ కరుణ.

"ఎంత మోసం... చేసాడు.... దీప్తి.... కేవలం ఒక డబ్బు మనిషిగా, ఓన్లీ కెరీర్ ఓరియెంటెడ్‌గా ప్రవర్తిస్తాడనుకోలేదు. సెల్ఫిష్‌గై...." పళ్లు గట్టిగా బిగపట్టింది కరుణ."

"పూర్ కరుణ... జస్ట్ రిలాక్స్, డబ్బు చుట్టే పరిభ్రమిస్తాడు మనిషి. గ్రహచారం బాగుంటే ప్రాప్తిస్తుంది మాంగల్యబలం, విధి వంచిస్తే మిగిలేది హాలాహలం." వేదాంత ధోరణి మొదలెట్టింది దీప్తి.

"విషం హరించుకోలేకపోతే అమృతానికై ఆశించడం మూర్ఖత్వమేనే, నీలి మబ్బుల్లో విహరించే మనసు పాతాళం వైపు పరుగుతీయాలని ఒక్క మారైన కోరుకోదు, ఎందుకో తెలుసా, మన మనోదృష్టి ఎప్పుడూ శిఖరంపైనే కేంద్రీకృతమైవుంటుంది." సుదీప్తి ఫిలాసఫీ.

బదులుగా కరుణ అంది, "శిథిలాలను పదిలంగా దాచుకోవాలేగాని జీవితాన్ని శిథిలంగా మార్చుకోవద్దు. నీ అభిప్రాయసరళి, నీ తిరుగుళ్ల ధోరణి ఎంతమందికి నచ్చుతుంది దీప్తి."

పిచ్చి కరుణ, పుకార్లకు భయపడి, కార్లలో షికార్లు మానుకుంటామా...? ఆశయాల కొలబద్ద అంతస్తులు సంపాదించడమేనే.... నీలాగ... ప్రేమ ఒకవరమనుకుంటే ఈ లోకంలో చివరకి మిగిలేది కేవలం శోకమని గుర్తుంచుకో...!!

అందరూ ... నీలాగే ఆలోచిస్తే, ప్రపంచం చాన్నాళ్లు ఉండేదేమో దీప్తి.

